పత్రికాప్రకటన కాకినాడ సెప్టెంబరు 18, 2018.

**బ్యాంక్ లింకేజ్ రుణ లక్ష్యాలను నవంబరు నాటికి పూర్తి చేయాలి.**

— జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా.

జిల్లాలో డిఆర్‌డిఏ వెలుగు పథకం ద్వారా మహిళా స్వయం శక్తి సంఘాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్ధేశించిన 1343 కోట్ల బ్యాంక్ లింకేజ్ ద్వారా రుణ లక్ష్యాలను నవంబరు నాటికి పూర్తి చేయాలని కలక్టరు కార్తికేయ మిశ్రా సూచించారు. మంగళవారం నాడు కలక్టరేట్ లో డిఆర్‌డిఏ వెలుగు పథకం అమలు తీరును కలక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ స్వయం శక్తి సంఘాలకు రుణాలు అందించటంలో జిల్లా రాష్ట్రంలో ప్రధమ స్థానంలో ఉందన్నారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 28వేల 388 గ్రూపులకు 815 కోట్ల రుణాలు అందించటం జరిగిందన్నారు. అదే విధంగా స్త్రీ నిధి పథకం క్రింద 70.84 కోట్ల లక్ష్యం కాగా ఇప్పటి వరకు 50.60 కోట్ల రుణాలు అందించి జిల్లా రాష్ట్రంలో 2వ స్థానంలో వుందన్నారు. ఈ పథకాల అమల్లో గిరిజన ప్రాంతాల్లో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలక్టర్ సూచించారు. స్వయం శక్తి సంఘాల గ్రేడింగ్‌లో ప్రస్తుతం ‘ సి ’ గ్రేడ్ లోవున్న 1262 గ్రూపులను వారి సామర్ధ్యం పెంచి ‘బి’, లేదా ‘ఎ ’గ్రేడ్‌ల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. చంద్రన్న భీమా పథకం క్రింద 96.5 శాతం క్లైమ్‌లు అప్‌లోడ్ చేసి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందన్నారు.

**ఆధార్ మరియు బ్యాంక్ అక్కౌంట్‌లకు ఒకే సెల్ నెంబరు ఉండాలిః-** రాష్ట్రంలో ప్రభుత్వం నిరుద్యోగ భృతిని అందించేందుకు ప్రవేశపెట్టిన యువ నేస్తం పథకం క్రింద జిల్లాలో లక్షా 20 వేల మంది నిరుద్యోగ యువత ప్రయోజనం పొందుతారని కలక్టర్ తెలిపారు. ఈ పథకం క్రింద ప్రయోజనం పొందడానికి నిరుద్యోగ యువతకు ఆయా నిబంధనలపై పూర్తి స్థాయి అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం క్రింద దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులకు ఆధార్ కార్డు పై ఉన్న సెల్ నెంబరు కలిగి ఉండాలని అదే విధంగా అదే నెంబరు బ్యాంకు అక్కౌంట్‌కు అనుసంధానం కలిగి ఉండాలన్నారు. దీని ద్వారా వచ్చే ఓటిపి ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఆధార్ నమోదు సమయంలో ఇచ్చిన సెల్ నెంబరు లేకపోతే నూతన సెల్ నెంబరును ఆధార్ మరియు బ్యాంకు ఖాతాలతో అనుసంధానం చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో జేసి-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్‌డిఏ పిడి డి.మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )